క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.2.50 లక్షల విరాళం



చెక్కు అందిస్తున్న కృష్ణనాయక్ తదితరులు

కందుకూరు: మండల పరిధిలోని పులిమామిడిలో నూతనంగా చేపట్టిన శ్రీ శివరామ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సభావత్ కృష్ణనాయక్ రూ.2.50 లక్షల విరాళం అందజేశారు. శనివారం దేవాలయం కమిటీ సభ్యులకు ఆయన చెక్కును అందించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ నిర్వాహకులు బి.పాండురంగారెడ్డి, జి.మల్లయ్య, పి.యాదయ్య, రవీందర్, బి. మహేందర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, టి.మహేందర్, భిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ ఆలయ హుండీ లెక్కింపు

పహాడీషరీఫ్: మామిడిపల్లి శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక హుండీని దేవాదాయ శాఖ అధికారులు శనివారం లెక్కించారు. ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, ఆలయ మాజీ చైర్మన్ బండారి గోపాల్ యాదవ్‌ల సమక్షంలో లెక్కించిన హుండీ ఆదాయం రూ.1,60,580లుగా తేలింది. భక్తుల తాకిడితో హుండీ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

విమర్శలు సరికాదు

బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్



తుక్కుగూడ: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి పై మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి విమర్శలు చేయడం సరికాదని ఆ పార్టీ తుక్కుగూడ పట్టణ అధ్యక్షుడు జల్లాల లక్ష్మయ్య యాదవ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి సబితారెడ్డిపై విమర్శలు చేసే మనోహర్‌రెడ్డి తన స్థాయిని తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకురాలిపై అవాకలు చవకాలు పేలడం మానుకోవాలని హితవు పలికారు. సమస్యలు ఏమైనా ఉంటే అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పహాడీషరీఫ్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిట ఆపన్నహస్తంగా మారిందని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాం కాలనీకి చెందిన మల్లేశ్ అనారోగ్యానికి గురై సీఎంఆర్‌ఎఫ్‌కు స్థానిక కౌన్సిలర్ ద్వారా దరఖాస్తు చేయించుకున్నాడు. మంత్రి సిఫారసు మేరకు రూ.30 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును మంత్రి బాధితుడికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, వి.శంకర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, అర్జున్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన సూద ఆంజనేయులు శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆంజనేయులు మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి రూ.4 వేలు అందజేశారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, ఉప సర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్, నాయకులు మల్లేశ్‌గౌడ్, రాంచందర్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కడ్తాల్: మండల పరిధిలతోని గడ్డమీది తండా పంచాయతీలో రూ.5లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలు, తండాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు నాయక్, ఉప సర్పంచ్ రమణ, వార్డు సభ్యులు బన్సీలాల్, అమృ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిరసనను విజయవంతం చేయండి

దిల్‌సుఖ్‌నగర్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని దుర్మార్గంగా రద్దు చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో నిరసన దీక్ష మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

శిఖం.. మాయం..!

- రావిర్యాల ఎఫ్‌టీఎల్ పరిధిలో భూములు అన్యాక్రాంతం
- ఎల్‌ఓసీలు సృష్టించి ప్లాట్ల అమ్మకాలు
- పట్టించుకోని పాలకులు

చెరువుల శిఖం భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. కొందరు అక్రమార్కులు ఎఫ్‌టీఎల్ భూములపై కన్నేసి కబ్జాలు చేశారు. ఈ భూములకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎల్‌ఓసీలు సృష్టించి వెంచర్లుగా మార్చి ప్లాట్లను విక్రయించారు.



రావిర్యాల పెద్ద చెరువు

తుక్కుగూడ: జిల్లా పరిధిలోని అతి పెద్ద చెరువుల్లో రావిర్యాల పెద్ద చెరువు ఒకటి. 16వ శతాబ్దంలో గోల్కొండ రాజు ఇబ్రహీంకులీ తాగు, సాగు నీరు అందించేందుకు ఈ చెరువు తవ్వించారు. 800.20 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు ఎండిపోయింది. దీంతో కొందరు అక్రమార్కులు ఈ శిఖం భూములపై కన్నేశారు. అధికారుల అండదండలతో ఎల్‌ఓసీలు సృష్టించి వెంకర్లు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయించారు. ఈ భూములను ప్రముఖ కంపెనీల యాజమాన్యాలతో పాటుగా జాతీయ ప్రశాంత క్రీడాకరుడు కొనుగోలు చేసినట్లు సమాచారం.

నీట మునిగిన వెంచర్లు

ఇరవై ఏళ్ల తర్వాత.. మూడేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలతో రావిర్యాల పెద్ద చెరువు పూర్తిగా నీటితో నిండింది. చెరువు శిఖం భూమిలో వెలిసిన వెంచర్లు సైతం నీట మునిగాయి.

హద్దులు ఏర్పాటు చేయాలి

చెరువు శిఖం భూములకు ఎఫ్‌టీఎల్ ఏర్పాటు చేయాలని గతంలో ఇరిగేషన్ అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరారు. చెరువు నిండి రెండేళ్లవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చెరువు నిండుగా ఉన్నప్పుడు హద్దుల ఏర్పాటు సులభమవుతోందని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సర్దార్‌నగర్, రావిర్యాల గ్రామానికి చెందిన ఈ.అంజయ్య 2016లో రావిర్యాల చెరువుకు బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ ఏర్పాటు చేయాలని హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హైకోర్టు గతేడాది డిసెంబర్‌లో రావిర్యాల చెరువును ఆక్రమణలపై సర్వే చేయమని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

హైకోర్టుకు నివేదిక ఇచ్చాం

రావిర్యాల చెరువుకు బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. దీంతో జనవరిలో రెవెన్యూ, మున్సిపాలిటీ, హెచ్‌ఎండీఏ, తమ శాఖ సిబ్బంది కలిసి సర్వే చేశాం. చెరువుకు సంబంధించిన వివరాలను హైకోర్టుకు అందజేశాం. కోర్టు నిర్ణయం మేరకు హద్దులను ఏర్పాటు చేస్తాం.

– సుప్రియ, ఇరిగేషన్ ఏఈఈ, శంషాబాద్ డివిజన్

నీటిని పొదుపుగా వాడుకోవాలి

బడంగ్‌పేట్: ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ పద్మ, వాటర్ వర్క్స్ డీజీఎం హరీశ్ కుమార్, మేనేజర్ ప్రియాంక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణానికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. నీరు అత్యంత విలువైనదని, ప్రతి వర్షపు నీటి చుక్కను నిలువ చేసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో నీటిని పొదుపుగా వాడుకునేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి నీటి పొదుపు గురించి ప్రజలకు, కాలనీవాసులకు అవగాహన పరిచారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఐలయ్య యాదవ్, పాఠశాల హెచ్‌ఎం పద్మ, గాయత్రి ఫౌండేషన్ నిర్వాహకుడు రవికుమార్, స్వాతి, హర్షవర్ధన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



నీటిని పొదుపు చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న జలమండలి అధికారులు

ఉద్భావన ఎడ్యూ ఫెస్ట్



ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ త్రివేణి పాఠశాలలో శనివారం ఉద్భావన–ఎడ్యూఫెస్ట్–2023 పేరిట సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. పూర్వ విద్యార్థులతో కలిసి చేపట్టిన ఫెస్ట్‌ను పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు తరగతి గదిలో తాము నేర్చుకున్న అంశాలను హావభావాలతో చక్కగా వివరించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి ఫెస్ట్‌లతో విద్యార్థుల్లోని ప్రతిభను, నైపుణ్యాన్ని వెలికి తీయొచ్చన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీల్, ప్రధానోపాధ్యాయురాలు యోగేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ బ్రహ్మోత్సవాలు



గరుడ హోమంలో పాల్గొన్న భక్తులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పరిధి హుడాకాంప్లెక్స్‌లో కొలువుదీరిన రామాలయం శివరామ క్షేత్రం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. 23వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం యాగశాలలో ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజకుమార్‌గుప్తా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను ప్రతీ సంవత్సరం వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీవారి కల్యాణోత్సవం, సుదర్శన హోమం కన్నుల పండువగా జరుపుతామన్నారు.

ప్రజాసేవకే 'ఐక్యత'

ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: ప్రజాసేవే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలుగా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి పరిధిలోని జమ్ములబావి తండాకు చెందిన నిరుపేద మహిళ బాయమ్మకు ఇచ్చిన హామీ మేరకు శనివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం అభిమానుల మధ్య ఆయన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్మాస్‌పల్లి సర్పంచ్ శంకర్, స్థానికులు జగన్‌గౌడ్, రవీందర్‌గౌడ్, శేఖర్, రాములు, విజయ్, రవి, శ్రీకాంత్, వెంకటేశ్, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, సభ్యులు శ్రీరాములు, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

తలకొండపల్లి: ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, నరేందర్, శివ, భరత్, రాజు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

మహాధర్నాకు తరలిన బీజేపీ నాయకులు



ర్యాలీగా తరలివెళ్తున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: మా నౌకరీలు మాగ్గావలే అనే నినాదంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తలపెట్టిన మహాధర్నాకు బడంగ్‌పేట కార్పొరేషన్ నుంచి ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీగా తరలివెళ్లారు. ఇందిరాపార్కులో తలపెట్టిన మహాధర్నాలో బండి సంజయ్‌కు బాసటగా నిలిచారు. తరలివెళ్లిన వారిలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, రవికాంత్‌గౌడ్, సుజాత, మంత్రి మహేష్, ఐలయ్యయాదవ్, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేనా తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ దిగ్బంధానికి సన్నాహక పాదయాత్ర



మాదిగల సన్నాహక పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

తలకొండపల్లి: ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ వచ్చే నెల 4న హైదరాబాద్ దిగ్బంధానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్‌పూలే ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మాదిగల సన్నాహక పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటట్లాడూ.. ఏ,బీ,సీ,డీ వర్గీకరణతోనే అన్ని ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేపడతామన్న ప్రభుత్వం ఎనిమిదేళ్లయినా నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, జ్యోతయ్య, ఎంఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, నారాయణ, వాసు, నర్సింహ, వెంకటయ్య, జగన్, మహేందర్, కృష్ణయ్య, యాదయ్య, శేఖర్, మల్లేశ్, గణేశ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యువత మంచి మార్గంలో నడవాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీలత

రాజేంద్రనగర్: తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వొద్దని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ శ్రీలత సూచించారు. మధుబన్ కాలనీ చౌరస్తాలో శనివారం రాత్రి స్థానిక యువకులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు తదితర విషయాలను గమనించాలన్నారు. చెడు స్నేహాలు మంచివి కాదని పిల్లలకు తెలియజెప్పాలన్నారు. యువకులు అర్ధరాత్రి వరకు బస్తీలు, రోడ్లపై తిరగవద్దని అన్నారు. తమ ప్రాంతంలో ఎలాంటి అసంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా తమకు సమాచారం అందించాలన్నారు. మాదకద్రవ్యాలను ఎవరు సేవించినా, విక్రయించినా సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్‌ఐ శ్రీలత అన్నారు.

బొడ్రాయి ఏర్పాటుకు విరాళం

రూ.10.50లక్షలు అందజేసిన వైస్ ఎంపీపీ ఆనంద్



వైస్ ఎంపీపీ ఆనంద్‌ను సన్మానిస్తున్న నాయకులు

కడ్తాల్: మండల కేంద్రంలో బొడ్రాయి ఏర్పాటుకు అవసరమైన రూ.10.50లక్షల విలువైన స్థలాన్ని వైస్ ఎంపీపీ బావండపల్లి ఆనంద్ కొనుగోలు చేసి విరాళం అందజేశారు. ఈ మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్‌ను సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు చందోజీ, భిక్షపతి, అశోక్, కృష్ణ, జహంగీర్‌అలీ, సిద్దిగారి దాస్, చంద్రయ్య, వెంకటేశ్, గణేశ్, సురేశ్, నాగార్జున్, రాజేందర్, రాములు, జంగయ్య మహేశ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హస్తినాపురంలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: తెలంగాణలో చేసిన అభివృద్ధి మార్పును భారతదేశంలో నలువైపులా చాటేదిశగా సాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందరూ మద్దతు పలకాల్సిన అవసరం ఉందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రూ. 3 వేల కోట్ల వ్యయంతో ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. శనివారం హస్తినాపురంలోని ఈదులకంటి గార్డెన్‌లో పార్టీ డివిజన్ అధ్యక్షుడు అండోజు సత్యంచారి అధ్యక్షతన జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్‌ఎస్ పార్టీలోకి మారేటప్పుడు సీఎం కేసీఆర్‌కు 5 డిమాండ్లు పెట్టానని వాటిని నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం ఉంటుందని అందరూ కలిసికట్టుగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, డేరింగుల కృష్ణ, ఆదిలక్ష్మి, ఉదయ్‌రెడ్డి, బాలం ఈశ్వర్, కంచర్ల శివారెడ్డి, గోదల రఘుమారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పల్లం శ్రీనివాస్, నాగేశ్వర రావు, నల్ల నాగిరెడ్డి, సయ్యద్ పాషా, శ్రీనివాస్‌నాయక్, అనిత, భీమ్‌నాయక్, సల్వాచారి, గోపీ మధు, శ్రీరాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

చైతన్యపురి: బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ చైతన్యపురి డివిజన్ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం, కాలనీ సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనం ప్రభాత్‌నగర్‌లోని మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఎమ్మెల్సీలు రమణ, దయానంద్‌గుప్తా, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్‌ఎస్‌లో ప్రతి కార్యకర్తతోపాటు ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. పార్టీ అనుబంధ సంఘాలలో పదవులు ఉన్న ప్రతి ఒక్కరూ నియోజకవర్గ పరిధిలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ప్రత్యేక శ్రద్ధ, సహకారంతో నియోజకవర్గంలో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో అత్యధిక పార్కులు, స్విమ్మింగ్‌పూల్‌లను అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వివరించారు. ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్, నాయకులు రాపోలు సుధాకర్, చంద్రశేఖర్‌రెడ్డి, శివప్రకాష్, శరత్‌చంద్ర, నాగలక్ష్మి, జయశ్రీ, శేషకుమారి, విశ్వప్రేమ్, లక్ష్మీనారాయణ, నరేష్, నరేందర్‌రెడ్డి, కిరణ్, జలంధర్, కృష్ణారెడ్డి, చిన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

ఆమనగల్లు: చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని ఆమనగల్లు ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ గిరిజన విద్యాలయంలో శనివారం పోషణ పక్షం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సక్కుబాయి మాట్లాడుతూ.. చిరుధాన్యాలు.. సిరిధాన్యాలు అన్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే దీర్ఘకాలిక రోగాలను నయం చేసుకోవచ్చునని సూచించారు. ఊదలు, సామలు, కొర్రలు, అరికలు, రాగులు, జొన్నలు, సజ్జలు తదితర చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని వీటితో ఫైబర్, ప్రొటీన్స్, విటమిన్ బి అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు శబరి, జయమ్మ, సరళ, పార్వతి, పద్మ, బాలమణి, తిరుమల, మమత, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, రజిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



పోషక ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు